ఆకాశ వీథిలో

# అపరంజి బొమ్మ

(పిల్లల సైన్స్ ఫిక్షన్ నవల)

---

వి. శ్రీనివాస చక్రవర్తి

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | విశాల విశ్వం | 5 |
| 2. | ఇల్లే ఒక ప్రపంచం | 21 |
| 3. | అంధకారంలో అనిశ్చితి | 37 |
| 4. | భూలోకానికి బై బై | 49 |
| 5. | మబ్బు చాటు మరో చంద్రుడు | 60 |
| 6. | మేఘదేశం | 80 |
| 7. | జ్వాలాముఖి చేసిన సాయం | 101 |

# 1. విశాల విశ్వం

**"ఈ** విశాల విశ్వంలో..." గొంతు సవరించుకుంటూ పాఠం మొదలెట్టింది భ్రమరాంబా టీచర్.

అంతలో ఎదురుగా బల్ల మీద వున్న సెల్ ఫోన్ మ్రోగింది. మెళ్లో వేలాడుతున్న కళ్ల జోడు మళ్లీ తగిలించుకుని మొబైల్‌లో క్షణం క్రితమే వచ్చిన ఓ వాట్‌సాప్ సందేశాన్ని ఆత్రంగా చదివి "హహ్హ... హహ్హ" అని ఒళ్లంతా ఊగిపోయేలా కాసేపు తీరిగ్గా నవ్వింది.

మొదటి వరుసలో కూర్చున్న రెండుజళ్ల కవిత టీచరు కేసి రెప్పవేయకుండా చూస్తోంది. ఇంతేసి ఆ పిల్ల కళ్లలో టీచరు పట్ల ఆరాధనాభావం బాదొచ్చినట్టు కనపడుతోంది. టీచర్ నవ్వినా, దగ్గినా, ఛీకొట్టినా, చాక్ పీస్ రువ్వినా కవితకి ఇష్టమే. ఏనాడైనా ఆమెలా కావాలని ఆ పసి మనసులో ఓ చిన్ని ఆశ.

ఆ క్లాసులో రెప్పవేయకుండా చూసేది ఒక్క కవిత మాత్రమే కాదు. ఇంకా ఉన్నారు. అయితే వాళ్లు చూస్తున్నది టీచర్ని కాదు. కిటికీ పక్కనే కూర్చున్న నిశాంత్ కిటికీలో పైనుండి దిగొస్తున్న ఓ బుల్లి బల్లినే రెప్పవేయకుండా చూస్తున్నాడు. ప్రతీ క్లాసులోను ఆ బాలబల్లి ఎప్పుడు వచ్చి పలకరిస్తుందా అని వేయి కళ్లతో ఎదురు చూస్తుంటాడు. ఇక శంకర్రావు... మల్లె పూలో, మల్లె దండలో కాదు... ఏకంగా మల్లె చెట్టుని తలలో తురుముకుని తన ముందు కూర్చున్న సీతామాలక్ష్మి తల కేసి ధ్యానంగా చూస్తున్నాడు. అది మల్లె గంధానికి ఊపిరాడక, తల దిమ్మెక్కగా ఏర్పడ్డ ధ్యాన స్థితి కూడా కావచ్చు. ఉన్నది ఏడో క్లాసైనా ఏ పదిహేడో క్లాసులోనో ఉండాల్సినంత భారీ కాయం గల ప్రతాప్ తన ముందు కూర్చున్న పెర్సీ జుట్టుకి దారంతో ఓ చిట్టి కోతి బొమ్మ కట్టడానికి 'విశ్వ'ప్రయత్నం చేస్తున్నాడు.